అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 524 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 15- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/

# నాది తప్పైతే.. సారీ చెప్తా!

## బీఆర్ఎస్ చర్యలతోనే తెలంగాణకు మరణశాసనం

- చంద్రబాబు, జగన్ ముందు మోకరిల్లింది కేసీఆర్
- వారి హయాంలోనే పోతిరెడ్డిపాడు ఎత్తు పెరిగింది
- అప్పట్లోనే శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా ఏపీకి నీళ్లు
- కృష్ణా జలాలపై కేసీఆర్ సభకు వచ్చిన రోజునే చర్చ
- గోళీలు ఆడేందుకు ఢిల్లీ వెళ్లడంలేదు
- హక్కుల సాధనకు ఎన్నిసార్లైనా వెళతా
- దేశ ప్రధానిని బడే భాయ్ అంటే తప్పేంటి
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో సీఎం రేవంత్

2లో





### ప్రధాని మోడీని కలవడంలో రాజకీయం ఏముంది: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పెద్దన్న లాంటి వారని, అలాంటి వ్యక్తిని తాను కలవడంలో రాజకీయం ఏముంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటన పేరుతో తాను దుబారా చేయడం లేదని వెల్లడించారు. 2లో



### కోకాపేటలో అగ్నిప్రమాదం..

హైదరాబాద్ : నగరంలోని కోకాపేటలో ఈరోజు (శనివారం) సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. జి.ఎ.ఆర్. టవర్స్ రెస్టారెంట్‌లో గ్యాస్ సిలిండర్ పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

# రైతు రుణమాఫీ ఘనత మాదే

## దేశంలో ఏ రాష్ట్రమూ చేయలేదు

-రుణమాఫీ వివరాలను
గ్రామాలలోనే ప్రకటించాం
ఇచ్చిన మాటకు కట్టుబడి
హామీలు అమలు చేస్తున్నాం
శాసన సభలో డిప్యూటీ సిఎం భట్టి వెల్లడి

హైదరాబాద్ :దేశంలో ఎక్కడా లేని విధంగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాం చేశామన్నారు డిప్యూ సీఎం భట్టి విక్రమార్క. రుణమాఫీపై బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. 2లో





### జైల్లో నా పట్ల కఠినంగా వ్యవహరించారు: అమిత్ షా

గోలాఘాట్: కాంగ్రెస్ హయాంలో ఒకప్పుడు అసోంలో తనకు ఎదురైన అనుభవాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాగుర్తుచేసుకున్నారు. అసోం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను కొట్టడం, జైలులో పెట్టడం జరిగిందని, ఏడు రోజుల పాటు జైలు తిండి తిన్నానని అమిత్‌షా చెప్పారు. అసోంలోని డెర్గావ్‌లో "లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ"ని శనివారంనాడు ఆయన ప్రారంభించారు. 2లో



### తమిళ భాషపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఆసక్తికర వ్యాఖ్యలు

తమిళం మధురమైన భాష అన్న కేంద్ర మంత్రి తమిళంతో పాటు ప్రతి భాషను ఆస్వాదిద్దామన్న కేంద్ర మంత్రిమన ప్రధాన మంత్రి అదే స్ఫూర్తితో పనిచేస్తున్నారని వెల్లడి. 2లో



### జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయండి : స్పీకర్ కు బిఆర్ఎస్ వినతి

హైదరాబాద్ : తమ సభ్యుడు జగదీశ్ రెడ్డిపై విధించిన సస్పెన్ష్ ను ఎత్తివేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కోరారు. అసెంబ్లీ సభ ప్రారంభమయ్యే ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు , సుధీర్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాధవరం కృష్ణారావు, సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆయన ఛాంబర్‌కు వెళ్లి కలిశారు.



### కేంద్రంపై ఉమ్మేస్తే... ఆకాశంపై ఉమ్మేసినట్టే: - బండి సంజయ్

రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయన్న బండి సంజయ్ దమ్ముంటే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సవాల్‌కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని మండిపాటు 2లో

# బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణకు మరణ శాసనం : రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : కృష్ణా జలాల విషయంలో కేసీఆర్, హరీశ్‌రావులు తెలంగాణ మరణంశాసనం రాశారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఇవాళ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని తెలిపారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా నీటిని తీసుకుంటామన బీఆర్ఎస్ చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎస్ ఎల్ బి సి టన్నల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్ట్ వైపు కన్నెత్తి కూడా చూడలేదని అన్నారు. ఎపి సిఎం చంద్రబాబు ముందు కెసిఆర్, హరీశ్ రావులు మోకరిల్లి కృష్ణాజలాలలను ఎపికి అప్పగించారంటూ మండిపడ్డారు..

**కేసీఆర్‌కు క్షమాపణ చెబుతా..**

కృష్ణా జలాల విషయంలో నేడు సభకు వస్తే సమాధానం చెప్పాల్సి వస్తుందనే కేసీఆర్ మొహం చాటేశారని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఏ రోజైతే సభకు వస్తారో.. ఆ రోజు తాను కృష్ణా జలాలపై చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. ఆ చర్చలో తమ తప్పు ఏమైనా ఉందని నిరూపిస్తే.. నిండు అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులకు తాను క్షమాపణ చెబుతానని అన్నారు. కృష్ణ నదీ జలాల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి శాశ్వతంగా అన్యాయం జరిగిందని ఆరోపించారు.

2022లో ఏపీ ముఖ్యమంత్రి జగన్‌ను ప్రగతి భవన్‌కు పిలిపించుకుని పచభక్ష పరమాన్నాలు పెట్టారని అన్నారు. రాయలసీమలో ఇవాళ పోతిరెడ్డిపాడు, మాల్యాల, ముచ్చుమర్రి, రాయలసీమ లిఫ్ట ఇరిగేష్ నుంచి శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా రోజుకు 10 టీఎంసీ నీరు ఆంధ్రాకు అక్రమంగా వెళ్తోన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 60 రోజుల్లో 600 టీఎంసీల కృష్ణా జలాలు పోతే.. మనకు ఏం మిగుతాయని అన్నారు. ఎమ్మెల్యేగా కేసీఆర్ రూ.57.84 లక్షల జీతం తీసుకున్నారని.. ఇప్పటి వరకు ఆయన కేవలం రెండు సార్లే అసెంబ్లీకి వచ్చారని ఎద్దేవా చేశారు. ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. దక్షిణ తెలంగాణ రైతులకు కేసీఆర్ మరణశాసనం రాశారని సీఎం రేవంత్ ఫైర్ అయ్యారు.

**వాస్తవాలపైనే ప్రభుత్వం**

అబద్ధాల ప్రాతిపదిక కాదు.. వాస్తవాల మీద తాము ప్రభుత్వాన్ని నడపాలని చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగం లేకుండానే సమావేశాలు నిర్వహించారని ఆరోపించారు. గత ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పాటించ లేదని అన్నారు. మహిళా గవర్నర్‌గా తమిళిసై సౌందరరాజన్‌ను బీఆర్ఎస్ సర్కార్ అవమానించి విషయం నిజం కాదా అని ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగం గాంధీ భవన్ కార్యకర్త ప్రసంగంలా ఉందంటూ.. కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని కామెంట్ చేశారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు తాము మేనిఫెస్టో ఇచ్చామని.. అందులో చెప్పినవే అమలు చేస్తూ వన్నామని అన్నారు.

మంత్రివర్గం ఆమోదించిన నిర్ణయాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని.. తమ ప్రభుత్వం విధానాన్ని గవర్నర్ సభలో చెప్పారని పేర్కొన్నారు . అవగాహన లేనివాళ్లు పదేళ్లు మంత్రులుగా చేసినం అని చెప్పుకోవడానికి అనర్హులని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గుండు సున్నా రావడం పక్కా అని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ వాళ్లకు గవర్నర్ అన్నా.. మహిళలు అన్నా గౌరవం లేదని ఆరోపించారు. ప్రజా శ్రేయస్సు కోసం విపక్షాలు సూచనలు చేస్తే తప్పక స్వీకరిస్తామని అన్నారు. రాష్ట్రంలో అప్పుల కారణంగానే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశామని అన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని పేర్కొన్నారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీమ భరోసా పేరుతో ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు.

**సన్న వడ్లకు రూ 500 బోనస్**

సన్న వడ్లకు రూ.500 బోనస్సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇచ్చామని అన్నారు. గతంతో కేసీఆర్ వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే రైతులను వరి పండించాలని కోరామన అన్నారు. పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనగోలు చేస్తామంటూ రైతన్నలకు భరోసా ఇచ్చామని పేర్కొన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అని చెప్పుకున్నారని.. కానీ కాళేశ్వరంలో నీళ్లు లేకపోయినా.. రికార్డ్ స్థాయిలో ధాన్యం పడిందని అన్నారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు తీరని అన్యాయం చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

**గోలీలు ఆడేందుకు ఢిల్లీ వెళ్లడంలా**

30 సార్లు కాదు 300 సార్లు ఢిల్లీ వెళతానని తేల్చి చెప్పారు రేవంత్ రెడ్డి.. తానేమీ హస్తినకు గోలీలు ఆడేందుకు వెళ్లడం లేదన్నారు. తెలంగాణ హక్కుల కోసం, రావాలసిన నిధుల కోసం కేంద్రంతో మాట్లాడేందుకే వెళుతున్నానని పేర్కొన్నారు.. దేశ ప్రధానిని బడే బాయ్ అంటే తప్పేంటని బిఆర్ఎస్ ను ప్రశ్నించారు.. కేంద్రంతో ఎంత సఖ్యతగా ఉంటున్నా అక్కడి నుంచి ఎటువంటి అనుకూల స్పందన రావడం లేదన్నారు.. తెలంగాణపై వివక్షత ఇప్పటికీ కొనసాగుతుందని అన్నారు రేవంత్ ..

# దేశంలోనే రైతు రుణమాఫీ చేసిన ఘనత మాది - డిప్యూటీ సిఎం భట్టి

**-రుణమాఫీ వివరాలను గ్రామాలలోనే ప్రకటించాం**
**ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు అమలు చేస్తున్నాం**
**శాసన సభలో డిప్యూటీ సిఎం భట్టి వెల్లడి**



హైదరాబాద్ ?దేశంలో ఎక్కడా లేని విధంగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాం చేశామన్నారు డిప్యూ సీఎం భట్టి విక్రమార్క. రుణమాఫీపై బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో ఎంత రుణమాఫీ అయ్యిందో అన్ని లెక్కలు తమ దగ్గర ఉన్నాయన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై నేడు జరిగిన చర్చలో భట్టి మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లో రుణమాఫీ వివరాలను బోర్డులో పెడతామని చెప్పారు భట్టి.

ఇచ్చిన మాట తప్పొద్దని..ఏడాదిలోనే రుణమాఫీ చేశాం. రుణమాఫీపై అన్ని గ్రామాల్లో డిస్ ప్లే చేస్తున్నాం. గజ్వేల్ లో 237కోట్లు, సిరిసిల్లలో 175 కోట్లు రుణమాఫీ చేశాం. అవసరమైతే అసెంబ్లీ బయట బోర్డ్ లో వివరాలు పెడతాం. నిర్మల్ నయోకవర్గానికి202 కోట్లు ఇచ్చాం. సిద్దిపేటలో బీఆర్ఎస్ హయాంలో 96 .62కోట్ల రుణమాఫీ చేస్తే.. మా హయాంలో 177 కోట్ల రుణమాఫీ చేశాం. ప్రతి శాసనసభ నియోజకవర్గ లెక్కలు ఉన్నాయి. మేం పనులు చేశాం..మీలాగా ప్రచారం చేయలేదు. చెప్పిన స్కీంలన్నీ తప్పకుండా అమలు చేస్తాం. ఈ రాష్ట్ర ఖజానా ప్రజల కోసం కానీ బీఆర్ఎస్ నేతలకు కాదు. తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు. ఏ పథానికి ఎక్కడ ఎన్ని కోట్లు ఖర్చు చేశామో లెక్కలు ఉన్నాయి అని తెలిపారు భట్టి విక్రమార్క.

21వేల కోట్లు రుణమాఫీ చేశాం..

మంత్రి కోమటి రెడ్డి మాట్లాడుతూ, ఇంత పెద్ద రుణమాఫీ దేశంలో ఎక్కడా జరగదన్నారు. రూ 21 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ కు ఎందుకు కడుపు మంటో అర్థం కావడం లేదన్నారు. జనగామలో 28 వేల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని చెప్పారు .

# నన్ను కూడా కొట్టారు..ఏడు రోజులు జైలు తిండి తిన్నా

గోలాఘాట్: కాంగ్రెస్ హయాంలో ఒకప్పుడు అసోంలో తనకు ఎదురైన అనుభవాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాగుర్తుచేసుకున్నారు. అసోం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను కొట్టడం, జైలులో పెట్టడం జరిగిందని, ఏడు రోజుల పాటు జైలు తిండి తిన్నానని అమిత్‌షా చెప్పారు. అసోంలోని డెర్గావ్‌లో "లచిచ్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ"ని శనివారంనాడు ఆయన ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మిజోరంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ఇక్కడకు వచ్చారు.

"అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నన్ను కూడా కొట్టారు. అప్పుడు ముఖ్యమంత్రిగా హితేశ్వర్ సైకియా ఉన్నారు. మేము ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా "అస్సాం కీ గాలియాన్ సునీ హై, ఇందిరా గాంధీ ఖూనీ హై" అనే నినాదులు ఇచ్చేవాళ్లం. నేను కూడా అసోంలో జైలు తిండి తిన్నాను. అసోంని కాపాడేందుకు యావద్దేశం నుంచి ప్రజలు వచ్చారు. ఈరోజు అసోం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తోంది" అని అమిత్‌షా తెలిపారు. అసోం సీఎంగా హితేశ్వర్ సైకియా 1983-85, 1991-1996 వరకూ ఉన్నారు.

పోరాట యోధుడు లచిత్ బర్ఫుకాన్

మెఘులులకు వ్యతిరేకంగా విజయం సాధించడంలో అసోంకు సహకరించిన పోరాట యోధుడు లచిత్ బర్ఫుకాన్ అని, ఆయన పేరును పోలీసు అకాడమీకి పెట్టిన సీఎం హిమంత్ శర్మ అభినందనీయుడని అమిత్‌షా అన్నారు. లచిత్ బర్ఫుకాన్ అసోంకే పరిమితమైనప్పటికీ ఆయన బయోగ్రఫీ 23 భాషల్లో వెలువడి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. రాబోయే ఐదేళ్లలో లచిత్ బర్ఫుకాన్ పోలీసు అకాడమీ దేశంలోనే నెంబర్ వన్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి సర్బానంద్ సోనోవాల్ తదితరులు పాల్గొన్నారు.

# తమిళ భాషపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆసక్తికర వ్యాఖ్యలు

తమిళం మధురమైన
భాష అన్న కేంద్ర మంత్రి
తమిళంతో పాటు ప్రతి భాషను ఆస్వాదిద్దామన్న కేంద్ర మంత్రిమన ప్రధాన మంత్రి అదే స్ఫూర్తితో పనిచేస్తున్నారని వెల్లడి

కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు మధ్య జాతీయ విద్యావిధానం అమలు విషయంలో వివాదం నెలకొన్న సమయంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ఈరోజు తమిళనాడులోని శ్రీపెరంబుదూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, తమిళం మధురమైన భాష అని అన్నారు.

తమిళం చాలా మధురమైన భాష, మనమంతా తమిళ సంస్కృతిని గౌరవిస్తున్నామని వ్యాఖ్యానించారు. దేశానికి, ఈ ప్రపంచానికి అందిన ఆస్తుల్లో తమిళం ఒకటి అన్నారు. అన్ని భారతీయ భాషలను ఆస్వాదిద్దామని ఆయన పిలుపునిచ్చారు. మన ప్రధాన మంత్రి అదే స్ఫూర్తితో పనిచేస్తున్నారన్నారు. ప్రతి భారతీయ భాషకు ప్రత్యేక స్థానం, గుర్తింపు ఉండేలా చూసుకోవాలని ఆయన అన్నారు.

అదే సమయంలో మన మధ్య స్నేహాలు, సంబంధాలు దెబ్బతినకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. మొత్తంగా దేశాన్ని ఐక్యంగా, మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చుకోవడం, ప్రపంచం మన శక్తిని గుర్తించేలా చూసుకోవడం వంటి లక్ష్యాలను కలిగి ఉండాలని ఆయన అన్నారు.

## ప్రధాని మోడీని కలవడంలో రాజకీయం ఏముంది: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పెద్దన్న లాంటి వారని, అలాంటి వ్యక్తిని తాను కలవడంలో రాజకీయం ఏముంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటన పేరుతో తాను దుబారా చేయడం లేదని వెల్లడించారు. ప్రధాని, కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడతాయని ఆయన అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించాలని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోడీని కలిశానని ఆయన తెలిపారు. ప్రధానిని గౌరవించే విజ్ఞత తమదని, కానీ రాజకీయాల విషయానికి వచ్చినప్పుడు తాను కాంగ్రెస్ నేతను, మోడీ బీజేపీ నాయకుడు అని స్పష్టం చేశారు. అవసరమైతే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని ఢిల్లీకి తీసుకువెళతామని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నాలుగుసార్లు కలిశామని, నిర్మలా సీతారామన్, అమిత్ షాలను కూడా కలిసినట్లు వెల్లడించారు.

## జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయండి : స్పీకర్ కు బిఆర్ఎస్ వినతి

హైదరాబాద్ : తమ సభ్యుడు జగదీశ్ రెడ్డిపై విధించిన సస్పెన్ష్ ను ఎత్తివేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కోరారు. అసెంబ్లీ సభ ప్రారంభమయ్యే మందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు , సుధీర్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాధవరం కృష్ణారావు, సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆయన ఛాంబర్‌కు వెళ్లి కలిశారు. అనంతరం తమ సభ్యుడు జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌పై జగదీశ్ రెడ్డి ఏక వచనంతో ఎక్కడా మాట్లాడలేదని.. ఆయనపై సస్పెన్షన్ వేటు అక్రమం, అన్యాయమని సవివరంగా విన్నవించారు. సభా సంప్రదాయలను కూడా ఎక్కడా ఉల్లంఘించలేదని తెలిపారు. వెంటనే జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా స్పీకర్‌ను విజ్ఞప్తి చేశారు.

అసెంబ్లీలోనూ

తమ పార్టీ సభ్యుడు జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కోరారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు. మిమ్మల్ని అవమానించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడలేదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు సభ ప్రారంభమైన తర్వాత మాట్లాడుతూ%ా% స్పీకర్ ఎన్నిక సందర్భంగా మీకు బీఆర్ఎస్ పూర్తి మద్దతును ప్రకటించిందని హరీశ్ చెప్పారు. స్పీకర్ పట్ల గౌరవంగా వ్యవహరించాలని తమకు తమ పార్టీ అధినేత కేసీఆర్ చెపుతుంటారని తెలిపారు. తమ సభ్యులందరికీ మీపై ఎంతో గౌరవం ఉందని చెప్పారు. తమ సభ్యుడు జగదీశ్ రెడ్డి మీ గురించి ఏకవచనంతో మాట్లాడలేదని చెప్పారు. సభలో ఉంటే జగదీశ్ రెడ్డి మాట్లాడేవారని%ా% కానీ సస్పెన్షన్ కారణంగా ఆయన సభకు రాలేకపోయారని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించాలని కోరారు. సభలో జగదీశ్ రెడ్డికి మాట్లాడే అవకాశం కల్పించాలని విన్నవించారు.

## కోకాపేటలో అగ్నిప్రమాదం..

హైదరాబాద్ : నగరంలోని కోకాపేటలో ఈరోజు (శనివారం) సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. జి.ఎ.ఆర్. టవర్స్ రెస్టారెంట్‌లో గ్యాస్ సిలిండర్ పేలి%ా% ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో రెస్టారెంట్‌లోని పలువురు ఉద్యోగులు గాయపడ్డారు. దీంతో క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే, మంటలు చెలరేగిన రెస్టారెంట్ భవనంలో పలు ఐటీ కంపెనీలు కూడా ఉన్నాయి.

ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కేంద్రంపై ఉమ్మేస్తే... ఆకాశంపై ఉమ్మేసినట్టే: బండి సంజయ్



**రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయన్న బండి సంజయ్**
**దమ్ముంటే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సవాల్**
**కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని మండిపాటు**

తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి బాధ లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వరని, రుణమాఫీ చేయరని, పంటనష్టం ఇవ్వరని విమర్శించారు. దమ్మంటే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద ఉమ్మేస్తే ఆకాశం మీద ఉమ్మేసినట్టేనని చెప్పారు.

కేంద్రంపై, బీజేపీ నేతలపై విమర్శలు చేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. రాజకీయ నాయకుల స్టేచర్ గురించి కాకుండా రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించాలని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని చెప్పారు. రైతు సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని సూచించారు.

## మండల విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



అక్షర విజేత పెబ్బేర్

పెబ్బేరు మండలం లోని పి ఎం ప్రాథమికోన్నత పాఠశాల బునియాదిపూర్ ని విద్యాధికారి సందర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి

మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒంటి పూట బడి ప్రారంభమైనదని ఉదయము ఎనిమిది గంటలకు విద్యార్థులు. ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి హాజరుకావాలని మరియు మధ్యాహ్న భోజనము 12:30 కు మాత్రమే వడ్డించి పిల్లలు తిన్న తర్వాత వదిలిపెట్టాలని సూచించారు.. మండల విద్యాశాఖ అధికారి పిటిఎం మీటింగ్లో భాగంగా తల్లిదండ్రులు ఉద్దేశించి పీఎం పాఠశాలగా మన పాఠశాల ఎంపికవటం అనేది ఒక వరం లాంటిదని ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు తమ విద్యార్థుల కోసం వాడుకొని మంచి నాణ్యమైన విద్యను పొందవచ్చని మరియు పాఠశాలలో నూతనంగా ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ లో భాగంగా ఎల్కేజీ యూకేజీ తరగతులు నిర్వహిస్తున్నట్లు, దానితోపాటు విద్యార్థులు ఆటలతో

మాటలతో విద్యను నేర్చుకున అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకొని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ నాగ శేషు టీచర్ దయానంద్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాలుగో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ రిలే నిరాహార దీక్షలు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

నాలుగో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సంబంధించి రిలే నిరాహార దీక్షలు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా దివ్యాంగులు రిలే నిరాహార దీక్షలో నాల్గవ రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కాళ్ల జంగయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈర్లపల్లి బాబు హాజరయ్యారు. ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించే అంతవరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, హాస్టల్ వెల్ఫేర్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల, అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 1న, ఎస్సీ వర్గీకరణపై దేశ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేస్తూ రాష్ట్రాల వారిగా ఏబిసిడి వర్గీకరణ చేసే హక్కు రాష్ట్రాలకు ఉంటుందని స్పష్టం చేసింది. గత అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉన్నామని తెలిపారన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ 30 సంవత్సరాల మాదిగల కలను నెరవేరుస్తానని ఇప్పటివరకు జరిగిన గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలలో ఏబిసిడి వర్గీకరణకు అవకాశం కల్పిస్తానని అసెంబ్లీ సాక్షిగా తెలపడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పిన విధంగా దానికి కట్టుబడి ఉండి, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు, నిరసన దీక్షలు చేపడతామని స్పష్టం చేశారు.

## లేబర్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి



అక్షర విజేత దేవరకద్ర

కార్మికులు లేబర్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని ఆశ్రయ్ స్వచ్ఛంద సంస్థ వారు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ కోరారు. శనివారం దేవరకద్ర మండలంలోని అజిలాపుర్ గ్రామంలోభవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లేబర్ కార్డు లేని భవన కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్మికుల కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 180012011211 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బషీర్ లక్ష్మి కాంత్ గ్రామ మాజీ సర్పంచ్ చెన్నయ్య ఫీల్డ్ అసిస్టెంట్ రాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి నాయకులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి

**-ఎన్ఎస్యుఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నందకిశోర్.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బిఆర్ఎస్వి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను మార్కింగ్ చేసి అభ్యంతరకరమైన రీతిలో నిరసన తెలిపిన వారిపై కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయవలసిందిగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఎన్ఎస్యుఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నందకిశోర్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నందకిశోర్ మాట్లాడుతూ విద్యార్థి నాయకులమననే ముసుగులో కొంతమంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రతిష్టను దెబ్బతీసే విధంగా దురుద్దేశంతో సోషల్ మీడియాలో మార్ఫింగ్ చేసి అభ్యంతరకరమైన రీతిలో ప్రవర్తించడం దారుణమని, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంపై నిరసన తెలపడంలో ఎవరికి అభ్యంతరం ఉండదని కానీ ఆ నిరసన హుందాగా ఉండాలే తప్ప ఇతరుల మనోభావాలను వారి ప్రతిష్టను, హోదాను, గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదని మరి ముఖ్యంగా విద్యార్థి నాయకులమని చెప్పుకుంటూ ఇలాంటి చిల్లర చేష్టలతో విద్యార్థి సంఘాల పరువు తీయకూడదని, చదువుకునే విద్యార్థి నాయకులు ప్రభుత్వంపై నిరసన తెలిపే విధానం ప్రజలను చైతన్య పరిచేలా ఉండాలే తప్ప చీదరించుకునే వాటిలా ఉండకూడదని ఆయన అన్నారు. మా ఎన్.ఎస్.యు.ఐ నాయకులు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తమరి బిఆర్ఎస్ నాయకులు ఎన్ని అరాచకాలు చేసినా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపామే తప్ప మీలా దిగజారుడు నిరసనలు చేయలేదని ఇకనైనా బిఆర్ఎస్ మరియు బి ఆర్ ఎస్ వి నాయకులు పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో వారికి ఎన్ ఎస్ యు ఐ నాయకులు తగిన బుద్ధి చెప్తారని మా సహనాన్ని చేతకానితనంగా తీసుకోవద్దని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు అయ్యాన్ పటేల్, రంగారెడ్డి జిల్లా నాయకులు సచిన్, వెంకట్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీరు వృధా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి





**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**-ముదిగొండ మండలం కమలాపురం చెరువును పరిశీలించి, రైతులతో మాట్లాడిన అదనపు కలెక్టర్.**

అక్షర విజేత ముదిగొండ:

సాగునీరు వృధా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో పర్యటించి, చెరువు ను, కాల్వను, పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. రైతులతో ఏ ఏ పంటలు, నీరు అందుతున్నది, కోతలకు సమయం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయి కమిటీ అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. సాగునీరు వృధా కాకుండా చూడాలని, ఒక్క ఎకరా పంట ఎండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడాలి





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**



అక్షర విజేత ఖమ్మం:

విద్యార్థులు మొహమాటం వీడి, ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కొణిజర్ల మండలం పెద్దమునగాల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ - ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇక్కడ పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ ప్రారంభించడం, 3 నెలల కాలంలో విద్యార్థులలో మంచి మార్పును ఉపాధ్యాయులు సాధించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లం మాట్లాడే విధంగా తయారు చేయాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం రూపొందించామని అన్నారు. చిన్నతనంలో పాఠశాలలో గ్రామర్ తో సహా ఆంగ్లం నేర్పేవారని, ప్రస్తుతం పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, ఆంగ్లంపై ఉండే భయం పిల్లల్లో తొలగించేలా చర్యలు చేపట్టామని అన్నారు. మన దగ్గర ఉన్న క్షమత ఇతరులకు కమ్యునికేట్ చేసేందుకు సాధనంగా ఆంగ్లం ఉపయోగపడుతుందని అన్నారు. ఆంగ్లం మాట్లాడటంలో 3 నెలల కాలంలో విద్యార్థులలో మంచి మార్పు కనిపించిందని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బాగా పని చేస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలంతా మన పిల్లలు అనే దృక్పథంతో జిల్లా విద్యా శాఖ, ఉపాధ్యాయులు, జిల్లా యంత్రాంగం పని చేస్తుందని అన్నారు. పిల్లలకు మంచి విద్య అందించడమే ప్రభుత్వం యొక్క అత్యంత ప్రధాన కర్తవ్యమని అన్నారు. తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదివే అవకాశం లభించలేదని, పిల్లలు పెద్ద స్థాయిలో ఉండాలని ఆశించి తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలు బాగా చదువుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించు కోవాలని కలెక్టర్ విద్యార్థులను కోరారు. పోలీస్, టీచర్, డాక్టర్, శాస్త్రవేత్త, కలెక్టర్ వంటి గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. ఒక బుక్ లో మన లక్ష్యాన్ని రాసుకోవాలని, ప్రతి రోజూ ఆ లక్ష్యాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. మన లక్ష్యం దిశగా రోజు వారి కృషి చేస్తేనే ఫలితం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఒక రోజులోనే ఏది సాధ్యం కాదని , రెగ్యులర్ గా చదివితే ఫలితాలు వస్తాయని అన్నారు. మనకు ఆంగ్లం ఒక రోజులోనే రాదని, భయం, మొహమాటం లేకుండా ఇతరులతో, ఫ్రెండ్స్ తోటి మాట్లాడటం ప్రారంభించాలని, తప్పులను సరి చేసుకుంటూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ కొంత సమయం ఆంగ్ల కథ పుస్తకాలు చదవాలని కలెక్టర్ అన్నారు. పాఠశాల సిలబస్ లో స్పోకెన్ ఇంగ్లీష్ లేకపోయినా ఉపాధ్యాయులు మన కోసం ప్రత్యేకంగా కృషి చేస్తూ నేర్పిస్తున్నారని, అదే విధంగా మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత మరో 10 మందికి మనం సహాయం చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా పని చేస్తున్నాయని, ప్రభుత్వ విద్యా సంస్థలు మా పిల్లలు బాగుండాలి అనే సంకల్పంతో నడుస్తున్నాయని, తల్లి దండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో సమస్యలు, ఇంకనూ చేపట్టాల్సినసౌకర్యాల గురించి అడిగారు. పేరెంట్స్, టీచర్స్ సమావేశాలకు ఖచ్చితంగా హాజరుకావాలని, పిల్లల చదువుపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, మండల విద్యాధికారి అబ్రహం, అకడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఇంచార్జ్ తహసీల్దార్ జి. రాము, టీచర్లు, ఎన్.జి.ఓ. ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవకు చిరునామా నామ








## -ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు.
## -నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు.
## -నామ క్యాంప్ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలు.

అక్షర విజేత ఖమ్మం

ప్రజల సేవ కొరకు నిత్యం పరితపించే నాయకుడు, సేవకు చిరునామా అయిన బిఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా నామ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా మండలాల్లోని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ఖమ్మం కార్పొరేషన్, ఎన్ఎస్పీ క్యాంప్, రామగిరిలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో నామ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నామ కుటుంబ సభ్యుల గోత్ర నామంపై అర్చన నిర్వహించి, స్వామివారికి విశేష పూజలు నిర్వహించి, వేదపండితుల ఆశీర్వాదం పొందారు. ఆ తర్వాత ఖమ్మంలో జూబ్లీపుర లోని నామ క్యాంప్ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి మాట్లాడినారు. ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి మొదలైందని, నామ లాంటి వ్యక్తులు మళ్లీ పార్టీని ఏకతాటిపైకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, రాబోయే కాలంలో నామను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. అలాగే, భగవంతుడు నామకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు. కూరాకుల మాట్లాడుతూ నామ నిస్వార్థ సేవకుడని, నామ రాష్ట్రానికి నిధులు విషయంలో నాడు పార్లమెంట్ లో చేసిన పోరాటంతో పాటు, జిల్లాకు సాధించిన నిధుల విషయం బిఆర్ఎస్ హాయంలో జరిగిన అభివృద్ధి గురించి కొనియాడారు. ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు మాట్లాడుతూ నామ రాజకీయాల్లో రాక ముందు నుండే ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారని చెప్పారు. 2009, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష పైగా మెజార్టీ సాధించి 15వ లోక్ సభ సమయంలో తన పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక లక్ష ఇరవై ఐదు వేలకు పైగా గ్యాస్ కనెక్షన్స్, ఆరవై వేలకు పైగా ఇజ్జత్ రైల్వే పాసులు అందించిన భారతదేశంలోని ఏకైక ఎంపీ నామ అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసిన నామ చేసిన సేవ కార్యక్రమాలు, అభివృద్ధి కనిపిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేసారు. బిఆర్ఎస్ నేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వం రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మరల అధికారంలో వస్తుందని, మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన పొరపాటు మరల జరగకుండా నామ ను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. బిఆర్ఎస్ వైరా రూరల్ మండలపార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నామ గెలిచిన, ఓడిన రాజకీయాల్లో రాక ముందు నుండే నిత్యం ప్రజాసేవకు పరితపించే నాయకుడు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతూ పాటుపడుతూ ప్రపంచాన్నే గడ గడలాడించిన కరోనా లాంటి విపత్తు సమయంలో రాష్ట్రంలోని ఐదు జిల్లాలో శానిటైజర్, మాస్కులు పంపిణి చేయడంతో పాటు అనేక సేవ కార్యక్రమాలు చేయటంతో ఎంతో మందికి మెరుగైన వైద్యం అందించటానికి ఆపద్బాంధవుడులా ఆదుకున్నారని, అంతే కాకుండా ఉమ్మడి జిల్లాకు ఆరు అంబులెన్సులు నాడు తన నిధులు నుండి అందించారన్నారు. యాదవ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు, స్వర్గీయ చిత్తారు శ్రీహరి భార్య ఇందుమతి మాట్లాడుతూ నామ రాజకీయ రంగంలో రాక ముందు నుండే నామ తన ట్రస్టును ద్వారా ఎన్నో ఏండ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని, మహిళలకు కుట్టు మిషనలు పంపిణి తో పాటు నాడు ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాలో నీటి ఎద్దడి వున్నా ప్రాంతాల్లో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ మంచి ట్యాంకర్ ద్వారా తాగు నీరు అందించారని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో మహిళలకు అన్ని విషయాల్లో ప్రాధాన్యత ఇస్తూ పలు అవకాశాలు కల్పించారని, నామ నాగేశ్వరరావు లాంటి నాయకులు మరింత కాలం పాటు ప్రజా సేవలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, నాయకులు తన్నీరు రవి, ఏదునూరి శ్రీను, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు యాకుబ్, కృష్ణప్రసాద్, బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాస్, కొడగంటి ఆంజనేయులు, బిసి నాయకులు అప్పారావు, షేక్ సైదా, దినేష్, ఖమ్మం రూరల్ మండలం నుండి ఏర్పుల రాజా, కొంపెల్లి సురేష్, ఎలిశెట్టి కృష్ణ, మహిళా నాయకులు భూక్యా జ్యోతి, గద్దెల మరియమ్మ, గ్లోరీ, బిందు, చిలకాబత్తిని స్వరాజ్యంతో పాటుగా నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణప్రసాద్ , పగడాల రవి, పోట్ల నితీష్, షారుక్ అర్ఫాత్, హర్ష, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోత్ లక్ష్మణ్ ను ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు.



అక్షర విజేత బోనకల్ :

సుమారు నాలుగు సంవత్సరాలు తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై నేలకొండపల్లి మండలానికి వెళ్తున్న ఆర్. ఐ. గుగులోతు లక్ష్మణ్ కు శనివారం మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో మండల రేషన్ డీలర్ల సంఘం, రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. బదిలీపై వెళ్తున్న గుగులోత్ లక్ష్మణ్ వారి సతీమణి విజయకి మండల ప్రెస్ క్లబ్ 1 సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస రాథోడ్ మాట్లాడుతూ వృత్తిని అంకితభావంతో నిర్వహించి,విమర్శలకు తావు లేకుండా అందరి మన్నలను పొందడం కొందరి అధికారులకే సాధ్యమవుతుందని ఆకోవలోకే గుగులోతు లక్ష్మణ్ వస్తారన్నారు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేగల వేలాద్రి మాట్లాడుతూ ఆర్.ఐ లక్ష్మణ్ సుదీర్ఘకాలంగా రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకున్నట్లు తెలిపారు,ప్రజా సమస్యల పరిష్కరించడం కోసం మీడియాపరంగా ఆయన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించే దిశ పనిచేసేవారని అన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు బదిలీపై వెళ్తున్న ఆర్ ఐ లక్ష్మణ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంద సత్యానందం,షేక్ బాజీ షరీఫ్,యంగళ గౌతం, నాగటి రాజశేఖర్,మాగి ముఖేష్ తదితరులు ఉన్నారు.

# స్వామివారి భక్తులకు అన్నదానం



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు. శనివారం కొర్రపూల సీతారావమ్మ కుటుంబ సభ్యులు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్న వితరణ గామించారు. అన్నదానం చేయవలసిన భక్తులు తమ పేర్లు సేవా సమితి వారికి తెలియపరిచినట్లయితే వారి పేరు మీద అన్నదానం నిర్వహిస్తామని వారు తెలిపారు, కార్యక్రమంలో అధ్యక్షులు బొబ్బా కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి, ఉపాధ్యక్షులు ఇమ్మిడియేశ్వరచంద్ర విద్యాసాగర్, కార్యదర్శి ఎల్వి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ,కాకుమాను లీలా కృష్ణ, మాజీ ఈవో విష్ణుమూర్తి సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# భారత్ లో పుట్టిన వాళ్లంతా భారతీ తీయులే

## -బ్రదర్ సిరాజుల్ రెహ్మాన్




అక్షర విజేత ఖమ్మం :

ప్రపంచ మానవాళి చిట్టచివరి ప్రవక్త మహమ్మద్( స ) ఉల్లేఖనం ప్రకారం ముస్లింలు ఏ ప్రదేశంలో పుడితే అదే వారి మాతృ భూమి కాబట్టి ఆ మాతృ భూమి ని ప్రేమించడం ముస్లింల కర్తవ్యం , కాబట్టి భారతదేశంలో పుట్టిన ముస్లిం మైనార్టీ లందరూ భారతీయులేనని ప్రసిద్ధ ప్రవచన కారుడు పీస్ ఫౌండేషన్ అధ్యక్షుడు బ్రదర్ సిరాజుల్ రెహ్మాన్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఐ ఎం ఏ హాలులో డాక్టర్స్ అసోసియేషన్ ఫర్ ది రిలీఫ్ అండ్ ఎడ్యుకేషనల్( డేర్ ) ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు తోపాటు సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బ్రదర్ సిరాజుల్ రెహమాన్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి మన దేశం ప్రపంచానికి ఆదర్శంగా ఉందని , అతి పెద్ద ప్రజాస్వామ్యం దేశంగా మన దేశం పేరుగాంచిన విషయం అందరికీ విధితం కాగా మన భారత ఉపఖండం ప్రపంచంలోనే పవిత్రమైన , అత్యంత పుణ్యమైన ప్రదేశం భారతదేశం , ఎందుకంటే మానవాళి పరంపరకు ఆధ్యుడు ఆదాం ఈ ఉప ఖండంలో లో గల శ్రీలంకలో జన్మించాడని తెలిపారు. హిందువులు, ముస్లింలు మాత్రమే కాకుండా క్రిస్టియన్లు , సిక్కులు ,బౌదులు , జైనులు కూడా భారతీయులైనని స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నమాజులు జాకాతులు రోజా లతో పాటూ ఏకేశ్వర సిద్ధాంతాన్ని చాటి చెప్తున్నా వైనాన్ని వివరిస్తూ ఇహపర సాఫల్యాన్ని మనిషి తన మంచి చెడులతో సము పార్జించు కుంటాడని పేర్కొన్నారు. ఒక భూమి ఒక సూర్యుడు ఉన్నట్లే ఒక దేవుడు మాత్రమే ఉన్నాడని , ఆ దేవుడే సృష్టికర్తని , అతడినే మనం ప్రార్థించాలని, వేడుకోవాలని చెప్పారు. హిందూ సోదరులకు హోలీ శుభాకాంక్షలు ప్రకటించారు. డాక్టర్ అసోసియేషన్ ఫర్ రిలీఫ్ అండ్ ఎడ్యుకేషనల్ ( డేర్ ) రాష్ట్ర కార్యదర్శి నోమాన్ రిజ్వి మాట్లాడుతూ ఇస్లాం వ్యవస్థ మొత్తం ఐదు ప్రధాన పునాదులపై నిర్మించబడిందని , అందులో నమాజులు, రోజాలు, జకాతులు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ రంజాన్ మాసంలో పవిత్రంగా ఉంటూ ఉపవాసాలు పాటించాలని కోరారు. తాగుడికి ,జూదానికి ఇతర అనైతిక పనులకు దూరంగా ఉండాలని లక్ష్యంగా ఉపవాసాలు కేవలం రంజాన్ మాసం వరకే పరిమితం కాకుండా దీని నుండి స్ఫూర్తి పొంది భవిష్య జీవితం కూడా ఇదే విధమైన ఆచరణతో ఉండాలని ఇందులో లక్ష్యాన్ని గ్రహించాలని సూచించారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ ) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కంభంపాటి నారాయణ , కార్యదర్శి డాక్టర్ జగదీష్ లు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం , ఉపవాసాలు , ఇఫ్తార్ పార్టీలు ఐక్యమత్యం ఐక్యమత్యానికి నిదర్శంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటీ మెంబర్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ,డాక్టర్ జి వెంకటేశ్వర్లు ( జివి ) డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ డాక్టర్ రవి కుమార్ ,డాక్టర్ జంగాల సునీల్, డాక్టర్ కిరణ్, డాక్టర్ కుప్పు ధన మూర్తి, డాక్టర్ సురేందర్, డాక్టర్ సురేష్, డాక్టర్ తేజ ,డాక్టర్ బాబు రత్నాకర్ . డాక్టర్ విజయలక్ష్మి , డాక్టర్ పుష్పలత, డేర్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ అన్వర్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ ముస్తాక్ ,సెక్రటరీ డాక్టర్ ఫయాజ్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ గులాం షరీఫ్, ట్రెజరర్ డాక్టర్ మన్సూర్ ఇలాహి , డాక్టర్ నియాజ్ ఫరాజ్ ,కోర్ కమిటీ మెంబర్ రబ్బానీ , డేర్ మహిళా విభాగం ఇన్ ఛార్జ్ డాక్టర్ నైమా సుల్తానా , డాక్టర్ అమేరా , డాక్టర్ రెహనా, డాక్టర్ అర్శిదా ప్రభుత్వ ప్రైవేటు మెడికల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పిలుపుతో

## -చిన్నారి చికిత్స కోసం మరో రూ.1 లక్ష రూపాయలు ఆర్థిక సాయం
## -కుటుంబానికి అందజేసిన నాయకులు



అక్షర విజేత, తాండూరు

కాలేయ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి చికిత్స కోసం తాండూరు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, పిలుపు మేరకు శనివారం

9నెలల బాలుడు వశిష్ట చికిత్స కోసం మరో రూ. 1 లక్ష రూపాయలు ఆర్థిక%ఎ%సాయం నాన్న శివకుమార్, కు అందజేశారు. ఇటీవల కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా నేతలు శాలువాలు, బొకేలు తీసుకరాకుండా ఆ డబ్బులను చిన్నారి వశిష్ట చికిత్స కోసం అందచేలా చెల్లించాలని కోరారు. శ్రీనివాస్ రెడ్డి పిలుపు మేరకు పలువురు నగదు రూపంలో రూ.35వేలు, మిగతా 67 వేల రూపాయిలు ఫోన్ పే, గూగూల్ పే, ఆన్ లైన్ ద్వారా చెల్లించారు. మొత్తం నగదును తాండూరుకు చెందిన ప్రముఖ విద్యావేత్త పర్యాద రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు జోషి వికాస్, బాతుల నాగులు చిన్నారి మేనమామ చందుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్బీఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారి వశిష్ఠకు త్వరగా చికిత్స అందాలని, క్షేమంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## -ఏఐ ఆధారిత బోధనతో విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి
## -ఎంఈఓ బచ్చలి సత్తయ్య

అక్షర విజేత కొండపాక





ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బోధనతో విద్యార్థుల నైపుణ్యం పెంపొందుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా పలు పాఠశాలల్లో ఏఐ ఆధారిత బోధనను శనివారం ప్రారంభించారు. మండలంలో రెండు పాఠశాలలు ఎంపిక కాగా తిప్పారం ప్రాథమిక పాఠశాల, మంగోల్ ప్రాథమిక పాఠశాల్లో ఏఐ ఆధారిత బోధనను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఈ ఏఐ బోధన ఉపయోగపడుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వారిలో అభివృద్ధి చెందుతుందన్నారు. మానసిక వికాసం పెంపొంది చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతాయని పేర్కొన్నాడు. స్థాయినిబట్టి బోధన సాగుతుందన్నారు. విద్యార్థుల్లో ఈ బోధన ద్వారా అభ్యసన సామర్థ్యాలు పొందుతాయన్నారు. కార్యక్రమంలో తిప్పారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ బహదూర్, మంగోల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగ ప్రభాకర శాస్త్రి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి మధురవాణి రామకృష్ణారెడ్డి మాధురి సత్య కృష్ణ, తిరుమల్ రెడ్డి రాంప్రసాద్ ఏ ఏ పి సి చైర్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

# మా భూమికి పాసుబుక్కు ఇచ్చేవరకు నాపోరాటం ఆగదు.

**-మా భూమి కబ్జా చేసి రికార్డులు మార్చేశారు.**

**-అధికారులు లంచం తీసుకొని న్యాయంగా పనిచేయడం లేదు.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

మా భూమికి పాసుబుక్కు ఇచ్చేవరకు నాపోరాటం కొనసాగిస్తానే ఉంటానని, అధికారులు కబ్జాదారులతో కుమ్మక్కయి రికార్డులు మార్చారని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామం ఇబ్రహీంపట్నం మండలం గుడ్డేటి ప్రవీణ్ తండ్రి మల్లయ్య తన తాత వారసత్వంగా తండ్రికి సర్వేనెంబర్ 13, 44, 83, 86, 87 లో ఏడెకరాల 7:17 గుంటల భూమి గతంలో ఉన్నది మా నాన్నకు ఆర్టీసీలో ఉద్యోగం రావడం వల్ల మా సొంత గ్రామమైన నెర్రపల్లి నుండి కొత్తగూడెంలో ఉంట్టు ఉద్యోగంకు వెళ్లేవాడు. మా తండ్రి సోదరులు మా నాన్నకు ఆర్టీసీ డ్రైవర్ గా జాబ్ ఉందని మా భూమి కబ్జా చేసి రికార్డు మొత్తం మార్చేశారు. అప్పుడున్న ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో లంచం తీసుకొని రికార్డు మార్చారని, సమాచార హక్కు చట్టం ప్రకారం నేను ఆపిల్ చేసుకున్నందుకు ఇబ్రహీంపట్నం ఆర్డీవో మీరు డైరెక్ట్ గా ఎమ్మార్వో కార్యాలయంకు వెళ్లి ఎంక్వయిరీ చేసుకోండి అని చెప్పడం జరిగింది. మేము ఎంక్వయిరీ చేయడానికి వస్తే పాత ఫైలు ఏదైతే ఉందో అదే చూయిస్తున్నారు కానీ ఆ ఫైలు ఎలా వచ్చింది అనేది ఎవిడెన్స్ ఇవ్వడం లేదు. ఏమైనా అంటే డిప్యూటీ తాసిల్దార్ మీరు ల్యాండ్ పొజిషన్లో లేరు అని అంటున్నారు. సరే మేము పొజిషన్లో లేనట్టు రాతపూర్వకంగా రాసి ఇవ్వండి అని అడుగుతే రాసి ఇవ్వడం లేదు. ఇంకొకటి ఆర్టిఏ కింద ముస్లింలది ఫైలు ఉంది దానికి మాకు ఎలాంటి సంబంధం లేదు, ఇదేంది ఇందులోకి మాకు ఎలాంటి సంబంధం లేని ఫైల్ ఎలా వచ్చింది అని అడుగుతే మమ్మల్ని అడగవద్దు అని దురుసుగా సమాధానం చెబుతున్నారు. మా తాత నుండి వారసత్వంగా వచ్చిన భూమి నేను ఎలా వదిలిపెట్టాలి. 7 ఎకరాల 17 గుంటలు భూమి మా పేరు మీద చేస్తే ప్రభుత్వానికి ఎకరం భూమి రాసిస్తానని సీసీఎల్ఏకు లెటర్ పెట్టుకున్నాను. సీసీఎల్ఏ కూడా చట్ట ప్రకారం లేని పాసుబుక్కును రద్దుచేసి నాకు పాసు బుక్కు ఇవ్వాలని తెలిపింది అయినా 2017 నుండి 2024 వరకు ఆర్డీవో, కలెక్టర్, సెక్రటేరియట్, ప్రజావాణి, హైకోర్టు చెప్పిన ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో కార్యాలయ అధికారులు మాత్రం స్పందించడం లేదన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం.



అక్షర విజేత మునగాల

నేడు మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామం లో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో. హైదరాబాద్ వాస్తవ్యులు. పోతుల రామ్మోహన్ జయంతి సందర్భంగా. వారి కూతురు నార్లంక బాను మనోహర్ దంపతుల సహకారంతో ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం కోదాడ పట్టణానికి చెందిన యలమంచిలి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఇలా. తమ తండ్రి జయంతి సందర్భంగా. ఆడంబరాలకు పోకుండా నిరాదరణకు గురి అయిన ఎవరు లేని అనాధలకు ఇలా అన్నదానం చేసిన బాను మనోహర్ దంపతులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు. ఇలాంటి. పుణ్య కార్యాలు చేయాలని. అలాగే. ఈ ఆశ్రమానికి. ఆర్థిక స్థోమత గల దాతలు ముందుకు వచ్చి. ఆశ్రమానికి అండగా నిలవాలని. ఎవరికి తోచిన విధంగా వారు దాతృత్వంతో ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## కేన్ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్ జోన్ గా ప్రకటించాలి.

**-ఆయుర్వేద కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిశెట్టి శ్రీధర్.**



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న ఏకైక కేన్ ఏరియాను వరంగల్ కు చెందిన అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తో కలిసి వృక్షశాస్త్ర పరిశోధకులు, కేన్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ డాక్టర్ సుతారి సతీష్ శనివారం సందర్శించడం జరిగింది. పరిశోధనలో భాగంగా ఇక్కడ లభించే అరుదైన మొక్కలు, వాటి యొక్క స్థితిగతులు, పరిశోధన చేయడానికి ఉన్నటువంటి అవకాశాలు పరిశీలించడానికి పరిశోధక బృందం ఈరోజు కేన్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణలోనే ఉన్న ఏకైక కేన్ ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని, ఇక్కడ సుమారు 125 జాతుల మందు మొక్కలు ఉండి, వివిధ రకాలైన రోగాలను నయం చేయడానికి ఆయుర్వేదంలో ఉపయో గించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాక ప్రపంచవ్యాప్తంగా ఈరోజు ఆయుర్వేదానికి ప్రశక్తి పెరుగుతున్న దరిమిల ఇక్కడ 51 ఎకరాలలో లభించే ఈ అరుదైన మొక్కలు అన్నిటిని కాపాడుకొని, ఆరోగ్య భారత్ ను నిర్మించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. అంతేగాక రోజు రోజుకు తరిగి పోతున్న ఈ కేను ప్రాంతాన్ని రక్షించడానికి అధికారులు సత్వరమే ప్రణాళికలు రూపొందించి ఈ ప్రాంతాన్ని కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సుతార్ సతీష్ మాట్లాడుతూ 51 ఎకరాల చుట్టూ కందకాన్ని తవ్వించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కేన్ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్ జోన్ గా ప్రకటించి, కెనోపి వాక్ పేరుతో ఎకోటూరిజాన్ని అభివృద్ధి చేయాలని తద్వారా ఈ అరుదైన కేన్ మొక్కల ప్రాంతాన్ని రక్షించుకోవడం సాధ్య మవుతుందని తెలిపారు. పరిశోధన బృందంలో డాక్టర్ సుతారి సతీష్, డాక్టర్ అనిశెట్టి శ్రీధర్, ఆయుర్వేద పరిశోధక విద్యార్థులు నిఖిత, కృష్ణ సాయి, ఆకాష్, సుమ, తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు..







**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.**

**-రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.**

**-విశాలమైన రోడ్డులతో ప్రాంతం వేగవంతంగా అభివృద్ధి.**

**-మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల.**

అక్షర విజేత ఖమ్మం:

ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కాల్వొడ్డులోని మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పరిశీలించారు.

కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కేబుల్ బ్రిడ్జి పనులు రెండు వైపులా నుంచి సమాంతరంగా చేపట్టాలని, జూన్ లోపు ఎరక్షన్ పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఖమ్మం పట్టణానికి మణిహారంగా ఉండే విధంగా, హైదరాబాద్ లోని దుర్గం చెరువు వద్ద ఉన్న మోడల్ లో లాగా మన ఖమ్మం నగర ప్రధాన నది మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామని అన్నారు. 180 కోట్లతో ప్రభుత్వం ఖమ్మం నగరంలో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తుందని, బ్రిడ్జి నిర్మాణ పనులకు 141 కోట్లు, 39 కోట్లు భూ సేకరణ పరిహారానికి కేటాయించడం జరిగిందని అన్నారు. 24 నెలల వ్యవధిలో పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ప్రారంభంలో పనులు కొంత ఆలస్యమయ్యాయని అన్నారు. ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, వర్షాకాలం కంటే ముందు తూర్పు భాగం పనులు పూర్తి చేసుకుంటామని , అనంతరం పడమర వైపు పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ, చిన్న, చిన్న వ్యాపారులకు అవసరమైన సహకారం ప్రభుత్వ నుంచి అందించేందుకు కలెక్టర్ అధ్యక్షతన ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బ్రిడ్జ్ నిర్మాణంలో ఎటువంటి ఆస్తి కోల్పోయిన జీవనోపాధి కోల్పోకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోవడానికి వీలులేదని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ కు సంబంధించిన అప్రోచ్ రోడ్డు ను 6 లైన్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని అన్నారు. రహదారులు విశాలంగా ఉంటే పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు మంచి లాభం ఉంటుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు ఖమ్మం నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని అన్నారు. విశాలమైన రహదారులతో త్వరగా అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. బైపాస్ రోడ్డు, కస్బా బజార్ లో రోడ్డు విస్తరణ చేయడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైందని మంత్రి గుర్తు చేశారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం మీదుగా రాజమండ్రి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తవుతుందని అన్నారు. పొన్నెకల్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డుకు జాతీయ రహదారికి అమరావతి రాజధాని రోడ్డు కనెక్ట్ చేస్తూ 120 కోట్లు మంజూరు చేసామని అన్నారు. ఖమ్మం పట్టణం ట్రాఫిక్ ఫ్రీ చేసే దిశగా రాజమండ్రి, అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం, వాటిని కనెక్ట్ చేసేందుకు కూడా పనులు మంజూరు చేసామని అన్నారు. సకాలంలో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణ, నిర్మాణ పనులు వేగవంతంగా చేసేందుకు సహాయ, సహకారాలను కలెక్టర్ అందిస్తున్నారని, రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు, మీడియా పూర్తిగా సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ. హేమలత, ఈ.ఈ. యుగేందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ రవి కుమార్, ఆర్ అండ్ బి డిఈ చంద్ర శేఖర్, జెఈ విశ్వనాథ్, విద్యుత్ శాఖ ఏఈ క్రాంతి సిన్హా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఉద్యమాలకు దిక్సూచి మాన్యశ్రీ కాన్షిరాం





**-డాక్టర్ గ్రీష్మ ఉపేంద్ర బాయి**

అక్షర విజేత ఖమ్మం :

దేశంలో జరుగుతున్న జరగబోయే బహుజన ఉద్యమాలకు మాన్యశ్రీ కాన్షీరామ్ దిక్సూచి అని గైనకాలజిస్ట్ గ్రీష్మ , వీరనరీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి కొనియాడారు. శనివారం వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో బహుజన సమాజ్ ( బీఎస్పీ ) పార్టీ వ్యవస్థాపకులు , బహుజన రాజ్యాధికార సాధన ఉద్యమకారులు దివంగత కాన్షిరామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి , పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన రాజ్యాధికార సదస్సు లో వారు మాట్లాడుతూ భారత దశంలో బహుజన రాజ్యాధికారం కోసం కాన్షిరం వలే ఈ అంశంలో విజయం సాధించిన మరొక మేధావి , పోరాటయోధుడు కనిపించడు అని కొనియాడారు . బిజెపి కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే జాతీయ పార్టీలుగా ఉన్న రాజకీయ రంగంపై బహుజన సమాజ్ పార్టీని ఏర్పాటు చేయడమే కాకుండా ఆ పార్టీని దేశంలోని అతిపెద్ద రాష్ట్రంలో అధికారంలో తీసుకువచ్చిన ఘనత , దేశంలోనే అతిపెద్ద మూడవ జాతీయ పార్టీగా గుర్తింపు తెచ్చి పెట్టడం మామూలు విషయం కాదని అని అన్నారు. కాన్సిరాం నిబద్ధత , నిర్విరామ కృషి , పట్టుదల , విశ్వసనీయత , ఒక ఓటు ၊ ఒక నోటు నినాదం , భారతదేశ ముఖచిత్రంపై కాన్షిరాం చెరగని ముద్రతో పాటు భవిష్యత్తు నాయకుల పోరాటాలు, ఉద్యమాలకు ఒక గమ్యాన్ని, గమనాన్ని నిర్దేశించారని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే , చత్రపతి సాహు మహారాజ్ , పెరియర్ , రామస్వామి నాయకర్, నారాయణ గురు, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలతో తీవ్రంగా ప్రభావితుడై బహుజన రాజ్యాధికార లక్ష్యాన్ని నిర్దేశించుకుని , జీవితాంతం తన ఆశ యా సాధనకు కృషి చేస్తూ .... దేశంలోని బహుజన గుండెల్లో చిరస్మరణీయ చిరస్థాయిని ఏర్పరచుకున్నారు అని వివరించారు. అనేక రకాల ఉద్యమాలు రక రకాల పోరాటాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు కూడా ఆయన నిబద్ధత , విశ్వసనీయత, పట్టుదల, దార్శనికత నుంచి స్ఫూర్తితో పాటు పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మాన్యశ్రీ కాన్షిరాం అడుగుజాడలలో భవిష్యత్తు పోరాటాలు ఉద్యమాలు ఆయన సూచించిన మేరకు ప్రణాళికలు అదేవిధంగా బాంబ్ సేఫ్ ( ప్లే బ్యాక్ ) పేరుతో ఒక సంస్థను స్థాపించి ,ఉద్యోగ వర్గాలను సన్నద్ధ బహుజన సంఘటిత ఉద్యమాలను నిర్మించారని , చరిత్ర సృష్టించారని , వీటి స్ఫూర్తి ఆధారంగా ఉద్యమ కర్తలు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , సమితి ఉపాధ్యక్షురాలు బి. జ్యోతి , కార్యదర్శి స్పందన , అధికార ప్రతినిధి త్రివేణి , సహాయ కార్యదర్శి పి. లక్ష్మి, గౌరవ సలహాదారులు కే. లక్ష్మి , మీడియా ఇన్చార్జి బి. జ్యోతి , జిల్లా నాయకురాలు ఝాన్సీ ,ప్రమీల ,విజయ ,లలిత ,కవిత ,ఉష, దేవి ,పార్వతి ,నాగమణి, రవి ,చంద్రశ్రీ ,పూజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు కాన్షీ రామ్ ఆశయాలను కొనసాగించాలి.


**-సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షులు పోరిక శామేల్ నాయక్.**



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు పొరిక శామల్ నాయక్ ఆధ్వర్యంలో మహా నీయులు కాన్సీరామ్ జయంతి కార్యక్రమం లో శామల్ నాయక్ మాట్లాడుతూ, దేశంలో దళిత బహుజన మైనార్టీలు 90% శాతం ఉన్నప్పటికీ స్వాతంత్ర్య అనంతరం రాజ్యాధికారం బ్రాహ్మణ బనియాల చేతుల్లోకి వెళ్లిందని, దేశ సంపద భూములు వ్యాపారాలు బ్రాహ్మణ బనీయాలకు చేతుల్లో బందీగా మారాయి. కమ్యూనిస్టులు దున్నే వాడిదే భూమి అనుకుంటూ, అగ్రకుల రెడ్డి, కమ్మలు, బ్రాహ్మణ బనీయాల నుండి స్వాదీనం చేసుకున్నారు. దళిత బహుజన వర్గాలను వృత్తులకు పరిమితం చేశారు రాజ్యాధీ కారాన్ని అనుభ విస్తున్నారు. అంబేద్కర్ మనకు అందించిన ఓటు అనే ఆయుధంతో దళిత బహుజన వర్గాలు ఉద్యమాలు చేసి, రాజ్యాధికారం సాధించు కోవాలని కాన్సిరామ్ సూచించారనీ ఓటు మనది, అధికారం మనదే మన మెంత మందిమో మనకంత వాటా కోసం, సామాజిక న్యాయం కోసం పోరుబాట సాగించి, కాన్సిరామ్ ఆశయాలను కొనసాగించాలని న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు పొరిక శామల్ నాయక్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్, పెరిక సంఘం జిల్లా నాయకులు పెట్టమ్ మల్లి కార్జున్, లంబాడీ న్యాయ వేదిక నాయకులు బాలాజీ నాయక్, మాల మహానాడు నాయకులు గుండాల నర్సయ్య, బుచ్చన్న తది తరులు పాల్గొన్నారు.

# పరీక్షా భయం ఎందుకు?



పదవ తరగతి విద్యార్థులు పరీక్షలంటే ఎక్కువగా భయపడతారు. అయితే, తొలితరగతి నుంచీ పరీక్షలు రాస్తూనే ఉన్నారు. అంటే, పరీక్ష అనుభవం ఉంది. కానీ అప్పటికీ వారు ఎందుకు భయపడుతున్నారు? పరీక్షా భయం వెనుక ఉన్న కారణాలను పరిశీలిద్దాం.

### 1. పరీక్ష భయానికి మూలకారణాలు

ప్రతిఫల భయం: పదవ తరగతి పరీక్షలు జీవితం మీద ప్రభావం చూపుతాయని భావించడం, మంచి మార్కులు రాకపోతే అవకాశాలు తగ్గిపోతాయని భయపడటం.

సామాజిక ఒత్తిడి : తల్లిదండ్రులు, బంధువులు, ఉపాధ్యాయులు పెట్టే అంచనాలు ఎక్కువ కావడం.ఆత్మవిశ్వాసం కొరత తగినంత సిద్ధం కాలేదనే భావన కలగడం.

తీర్చలేని భయం కొంత మంది పిల్లలు మితిమీరిన భయంతో పరీక్ష దగ్గరికి వచ్చినప్పుడు మానసిక ఆందోళనకు గురవుతారు.

### 2. అనుభవం ఉన్నా, భయం ఎందుకు?

పెద్దదైన మార్పు చిన్న తరగతుల్లో పరీక్షలు సాధారణంగా అంత ప్రెషర్ ఉండవు. కానీ పదవ తరగతిలో ఉన్నత చదువులకు ఇది మైలురాయి.

కంపారిజం: ఇతరులతో పోల్చడం వల్ల భయం పెరుగుతుంది.

దుష్ప్రభావాలు'తప్పు చేస్తే ఏమవుతుందో?" అనే భయం మానసిక ఒత్తిడిని పెంచుతుంది.

### 3. అసలైన పరీక్ష భయం ఏమిటి?

విద్యార్థులు భయపడే పరీక్షలు చదువుకు సంబంధించినవి. కానీ జీవితంలో ఎదురయ్యే అసలైన పరీక్షలకు ముందు అనుభవం ఉండదు. అంటే, పదవ తరగతి పరీక్షలు భయపడాల్సినవే కావు. జీవితంలోని అసలైన పరీక్షలు అవి కాదు, నిజ జీవిత సవాళ్లు మనం ఎదుర్కొనాల్సిందే.స్కూలు స్థాయిలో జరిగే పరీక్షలు, అసైన్మెంట్లను కూడా చాలామంది తల్లిదండ్రులు సీరియస్‌గా తీసుకుంటారు. వాటిలో అద్భుతంగా మార్కులు వచ్చేయాలనే అభిప్రాయాన్ని పిల్లలకు కల్పిస్తారు. పిల్లలు ఆ భయాందోళనలతో రాయగల్గిన వాటిని కూడా సరిగా రాయరు. మార్కులు రావు. తిట్లకూ గురవుతుంటారు. ఇది సర్వసాధారణంగా ప్రతీ ఇంటా కనిపించే దృశ్యం. ఒక్కటి గుర్తుంచుకోవాలి%ా% తరగతిలో పెట్టే పరీక్షలు లేదా ఇచ్చే అసైన్మెంట్లు క్వార్టర్లీ, హాఫ్యర్లీ పరీక్షలకు సిద్ధపడేందుకు ఉపయోగపడతాయి. అంతేగాని అవే సంవత్సరాంతం పరీక్షలు కావు. పరీక్షలు వారానికో, పదిహేను రోజులకొకసారో పెట్టడంలో అర్థం అప్పటివరకూ నేర్చిన పాఠాలు ఎంతవరకూ క్షుణ్ణంగా వచ్చు, ఎవరు ఎందుకు వెనకబడివున్నారో ఉపాధ్యాయులు, టీచర్లు తెలుసుకోవడానికి పెట్టేవి. బాగా రాస్తూంటే సరే. బాగా రాయకుంటే మాత్రం తిట్టి, కొట్టి అవమానించాల్సిన అవసరం మాత్రం లేదు.

పరీక్షలు ఎలా రాయాలి, ఎంత బాగా రాయవచ్చు అనే అంశాలు స్కూలు స్థాయి, తరగతి స్థాయిల్లో జరిగే పరీక్షలు, అసైన్మెంట్ల ద్వారానే పిల్లలు తెలుసుకో గలరు. అందుకనే వీటికి తప్పకుండా హాజరుకావాలి. వీటిలో చేసిన పొరపాట్లను సరిదిద్ది బాగా రాయడానికి టీచర్లు మార్గాన్వేషణ చేయడానికి వీలుంటుంది. కనుక టీచర్లతో వీలైనంత సత్సంబంధాలు కలిగివుండాలి. టీచర్లకే పిల్లల చదువులోని లోటుపాట్లు తెలుస్తాయి. వారే సరిగ్గా లోపాలను వివరించగలరు. టీచర్-పేరెంట్ సమావేశాలకు తల్లిదండ్రులు వెళ్లాలి. అపుడే అనుమానాలు నివృత్తి అవుతాయి. లేకుంటే ఎన్నటికీ పిల్లల చదువు లోపాలు గ్రహించరు.పిల్లలకు లేనిపోని భయాలు, భ్రమలు కల్పించవద్దు. ముందు టీచర్లతో జరిగే సమావేశాల్లో మీ అభిప్రాయాలో, ఆందోళనో వ్యక్తం చేయండి. అపుడు స్కూల్లో పిల్లల ప్రవర్తన, చదువు స్థాయి టీచర్లు చెబుతారు. దాన్ని అనుసరించి పిల్లల భయాందోళనలు తొలగించే మార్గాలు వారు సూచించినట్టు పాటించండి. తరగతి గదిలో ఎక్కువ సమయం ఉంటారు కాబట్టి పిల్లల సంగతి టీచర్లకే బాగా తెలుస్తుంది. పరీక్షలు ఒకసారి సరిగా రాయనంత మాత్రాన మీ పిల్లలు చదువు నిర్లక్ష్యం చేస్తున్నారని అనుకోకూడదు. ఆ భావన నుంచి బయట పడండి.

### పరీక్షా భయాన్ని అధిగమించే మార్గాలు

పాజిటివ్ మైండ్‌సెట్ : పరీక్షలు జీవితాన్ని నిర్ణయించవు, అవి అవకాశాలను మాత్రమే కలిగిస్తాయి.సరిగ్గా ప్రిపేర్ అవ్వడం మంచి ప్రణాళికతో చదవడం భయాన్ని తగ్గిస్తుంది.

రిలాక్సేషన్ టెక్నిక్స్ ధ్యానం, యోగా, స్కిప్పింగ్ వంటివి ఒత్తిడిని తగ్గిస్తాయి.

తల్లిదండ్రుల ప్రోత్సాహం పిల్లల మీద ఒత్తిడి పెంచకుండా, వారిని మోటివేట్ చేయాలి.పరీక్షలు అనుభవం ఉన్నప్పటికీ, వాటి ప్రాముఖ్యత పెరిగినప్పుడు విద్యార్థులు భయపడతారు. అయితే, పరీక్షలను జీవితంలో సాధారణంగా తీసుకుంటే, భయం తగ్గిపోతుంది. అసలైన పరీక్షలు విద్యార్థి జీవితంలోనే మొదలవుతాయి. కాబట్టి, ఈ పరీక్షలు ఓ సాధారణ అనుభవంగా తీసుకుని ముందుకెళ్లాలి.

### ఎక్కువ మార్కులు సాధించడమెలా?

విద్యార్థులు చాలామంది దీన్ని గురించి తెగ ఆలోచిస్తూంటారు. ట్యూషన్లో బాగా చదవడం, రాయడం ఒక్కటే సరిపోతుందనుకుంటారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాయడంలో మెళకువలు నేర్చుకోవడంపై ఎక్కువ దృష్టి పెట్టాలి. మార్కులు బాగా రావాలంటే సమాధానాలు వీలైనంత బాగా, వివరంగా అర్థమయేలా రాయాలి. అనవసర వివరణ ఇవ్వడం మంచిదికాదు. సమయం కూడా వృథా అవుతుంది. పరీక్షా సమయం పూర్తిగా రాయాలి. చివర్లో సమయం వుంటే, ఒక్కసారి రాసినవన్నీ పరిశీలించుకుని, పొరపాట్లు వుంటే అవీ చిన్నవైతే మళ్లీ అక్కడ రాయడానికి ప్రయత్నించండి. అంతేతప్ప దిగులు పడవద్దు. బాగా వచ్చినవి ఎంతో బాగా రాస్తే అవే మంచిమార్కులు తెస్తాయి. అదే ధీమాతో వుండండి. ఈ విధానం పాటించండి..

1. సబ్జెక్టు మూలాలు క్షుణ్ణంగా తెలుసుకోండి.
2. మార్కులకోసం చదవద్దు.
3. ప్రశ్నలను క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకోండి. అపుడే స్పష్టంగా, వివరంగా సమాధానాలు రాయగలరు.
4. సమాధానాలు రాయడంలో ఒక క్రమపద్ధతని అనుసరించండి.
5. వీలయినంత గుండ్రంగా రాయాలి. లేకుంటే మార్కులు తగ్గే అవకాశం వుంటుంది.
6. వేగంగా రాయాలని నియమం పెట్టుకోవద్దు. బాగా రాయాలన్న భావనతోన వుండాలి. అపుడే వివరంగానూ రాయగలరు.
7. రానివాటిమీద ఎక్కువ సమయం వృథా చేయవద్దు.
8. పరీక్షల ముందు మంచి ఆహారం తీసుకోండి.

ఈ విధమైన మార్గాలు కచ్చితంగా అనుసరిస్తే స్కూలు విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లోనూ మంచి మార్కులు సాధించగలరు. పిల్లలూ ప్రయత్నించండి. ముందుగా మీమీ తరగతిలో జరిగే చిన్న పరీక్షల నుంచే పాటించడం ఆరంభించండి. మంచి ఫలితాలు అందుకుంటారు."భయం అన్నది మనసులోనే ఉంటుంది, మన విశ్వాసం దాన్ని ఓడించగలదు!"

# ఆర్. ఐ లక్ష్మణ్ ఉన్నత ఉద్యోగం తో తిరిగి బోనకల్ రావాలి

**- తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్.**

**-వృత్తి పట్ల అంకిత భావం తో పనిచేసే అధికారులను ప్రజలు గుర్తు పెట్టుకుంటారు : ఎంపిడిఓ రమాదేవి.**

**-పలు సమస్య లను సంయుక్తంగా పరిష్కరించాం : ఎస్. ఐ మధుబాబు.**

**-బదిలీ పై వెళ్లిన ఆర్. ఐ లక్ష్మణ్ కు ఘన సన్మానం.**

అక్షర విజేత బోనకల్ :

తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా విధులు నిర్వహించిన గుగులోతు లక్ష్మణ్ ఇటీవల బదిలీపై నేలకొండపల్లి మండలానికి వెళ్లిన సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో మండల రేషన్ డీలర్లు సంఘం, రెవిన్యూ సిబ్బంది సంయుక్తంగా ఆత్మీయ వీడుకోలు సభ ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,మండల అభివృద్ధి అధికారి రురావత్ రమాదేవి,ఎస్సై కడగండ్ల మధుబాబు,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా 4సంవత్సరాల 5నెలల20రోజులపాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన గూగులోత్ లక్ష్మణ్ ను వారి సతీమణి విజయకి అధికారులు, వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు, రైతు సంఘము నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...



రెవిన్యూ విభాగంలో పనిచేసే అధికారులకు విమర్శలు తప్ప పొగడ్తలు ఉండవని,నేడు బదిలీ పై వెళ్తున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ జటిలమైన సమస్యలను సమస్ఫూర్తితో పరిష్కరిస్తూ మండల ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.వారు రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. అనంతరం ప్రస్తుతం బదిలీపై వెళ్తున్న ఆర్ఐ లక్ష్మణ్ మాట్లాడుతూ ఇన్నేళ్లు తనకు విధి నిర్వహణలో అన్ని విధాలుగా సహకరించిన మండల నాయకులకు,మీడియా మిత్రులకు రుణపడి ఉంటానని, తన 24 ఏళ్ల పదవి కాలంలో బోనకల్ మండలం ప్రత్యేక మని, తనకు అవకాశం వస్తే తిరిగి ఉన్నత ఉద్యోగం సాధించి తిరిగి బోనకల్ మండలం కు వస్తానని అన్నారు.తన వృత్తి దర్మం లో భాగంగా ఎవరినైనా బాధపెట్టి ఉంటే పెద్దమనస్సు చేసుకొని మన్నించాలంటూ భావాద్వేగానికి లోనయ్యారు, ఈ కార్యక్రమము లో శాఖల అధికారులు పలు వివిధ పార్టీ ల రాజకీయ నాయకులు రైతు సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 148 వాహనాల బహిరంగ వేలం

**-పాట పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

**- ప్రకటించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి**

అక్షర విజేత ,తాండూరు

వికారాబాద్ జిల్లాలోని పోలీస్టేషన్లలో వివిధ సందర్భాల్లో పట్టుబడ్డ వాహనాలను వేలం వేయాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఈ మేరకు శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. వికారాబాద్ జిల్లా పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ సందర్భాల్లో పట్టుబడి వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాలను సేకరించారు. జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో భద్రపరిచిన వాహనాలు పోలీస్ చట్టం 1861లోని సెక్షన్ 26 ప్రకారం ఈ వాహనాలను



బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించడం జరిగిందని ప్రకటనలో స్పష్టం చేశారు.ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంతరం, యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు జిల్లా ఎస్పీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ప్రకటన విడుదలైన తేదీ నుండి ఒక



వారం లోపు వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. అలా చేయని పక్షంలో, ఈ వాహనాలను జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో ఈనెల 26న బహిరంగ వేలం వేయడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. పూర్తి వివరాలకు వాహనాల వేలం కమిటీ ఛైర్మన్, జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు, సెల్ నంబర్ 8712670012 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. వాహనాల వివరాలను జిల్లా పోలీస్ సోషల్ ( ఫేస్బుక్ వాట్సప్ ) మీడియాలో కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# నేత్రపర్వంగా సాగిన గోవిందుడి పురవీధి సేవ











అక్షర విజేత నర్సింహులపేట

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి, అలివేలు మంగమ్మ తీరు కల్యాణోత్సవాలలో భాగంగా గరుడ వాహనంపై ఆసీనుడైన గోవిందుడికి భక్తజన సంద్రంలో పురవీధి సేవ నిర్వహించారు, భక్తులు భక్తి భావంతో తన్మయత్వం చెందారు, పురవీధుల వెంబడి, మహిళలు మంగళహారతులతో స్వామివారికి నీరాజనం పలికారు, డోర్నకల్ శాసనసభ్యులు డా. రాంచంద్రనాయక్,సిఫారసు మే రకు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక సౌజన్యంతో ఇంటికన్నె గ్రామం, మేడిపల్లి రణ విజయ్ కుమార్ కళాబృందం ఆధ్వర్యంలో దేవతామూర్తుల వేషధారణలతో చిందు యక్షగాన బృందం ఒగ్గుడోలు నృత్య బృందం, డప్పు కళ బృందం బోనాల బృందం, మహిళ కోలాట బృందాలు , ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్వామి వారి రథానికి కనులు మిర్మిట్లు గొలిపేవిద్యుత్ కాంతులతో ఆధ్యాంతం భక్తిపార్వశ్య పాటలతో పురవీధుల వెంబడి చూపరులను ఆకర్షించాయి, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్,నర్సింహులపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్, పుర ప్రముఖులు ఎ రనాగి రమేష్, అనుమండ్ల వెంకటరెడ్డి, అర్చకులు నందనా చార్యులు, పవన కుమారాచార్యులు, కాస సందీప్,తదితర భక్తులు పాల్గొన్నారు

# పీఆర్ బీటీ రోడ్డు ఆక్రమణపై విచారణ జరిపిన డీపీఓ

**- బీటీ రోడ్డు కూడలి ఉన్నది వాస్తవం.. ప్రజలు**

ఆళ్ళపల్లి ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద పీఆర్ బీటీ రోడ్డు కబ్జా చేసి ఆక్రమించాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆళ్ళపల్లికి చెందిన వ్యక్తిపై స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇటీవల ఫిర్యాదు నమోదైంది. ఈ మేరకు శనివారం పంచాయతీ రాజ్ శాఖ సంబంధిత జిల్లా అధికారి(డీపీఓ) చంద్రమౌళి ఆళ్ళపల్లిలో స్థానిక ప్రజల్లో విచారణ చేపట్టారు. విచారణలో తేలిన వాస్తవాలను త్వరలోనే వెల్లడిస్తామని డీపీఓ చంద్రమౌళి చెప్పారు. కానీ, డీపీఓ విచారణ జరిపే సమయంలో రోడ్డు కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఉండి, సదరు వ్యక్తిపై ఫిర్యాదు చేసిన వ్యక్తి లేకపోవడం వాస్తవాలు వెలుగులోకి వస్తాయా? రావా? అని పలువురు మండల కేంద్రానికి చెందిన ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పీఆర్ బీటీ రోడ్డు కూడలిలా సుమారు గత 30 సంవత్సరాలుగా రోడ్డు ఉండేదని ఆళ్ళపల్లి గ్రామస్తులు నొక్కి చెప్తున్నారు. ఈ విచారణలో వాస్తవాలు రాని యెడలా సదరు ఫిర్యాదు దారుడు, కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న



వ్యక్తితో పాటు వివిధ పార్టీల నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజా క్షేత్రంలో సంబంధిత జిల్లా అధికారులు విచారణ చేపట్టాలని ఆళ్ళపల్లి ప్రజలు ముక్తకంఠంతో ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.